## వన దుర్గ మాతగా దర్శనమిచ్చిన దుర్గ మాత



పాపన్నపేట, జూలై 13, ప్రభాతవార్త : ఆషాడ మాసం మూడవ ఆదివారంపురస్కరించుకొని ఏడుపాయల దుర్గభవాని మాతను వనదుర్గమాత రూపంలో రకరకాలచెట్ల అడవిల సృష్టించి అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారు ప్రత్యేక రీతిలో చుపర్లను ఆకర్షించే విధంగాఅలంకరించారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమార్చనలు,. వీరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో చంద్రశేఖర్, సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, శ్యాంరాజ్, బ్రహ్మాచారి, బత్తినిరాజు, నర్సింలు, వరుణాచారి, నరేష్ యాదగిరి మహేష్ దీపక్, ఏర్పాటు చేయగా వేదపండితులు శంకర శర్మ, పార్థివ శర్మ,రాము, శేఖర్ నాగరాజు పూజలు నిర్వహించారుటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బందితో ప్రత్యేక బందో బస్త్ చర్యలు చేపట్టారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## వైభవంగా ఆషాఢ బోనాలు

పెద్ద శంకరంపేట, జూలై 13, ప్రభాతవార్త : ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ భవానీ మందిర్లో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఆలయ కమిటీ అధ్వర్యంలో అమ్మవారికి మహిళలు ఊరేగింపుగా తరలివెళ్లి భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయకమిటీ అధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు + ఆర్యన్.సంతోష్ కుమార్. శివకుమార్, శ్రీనివాస్, సుభాష్,పురోహితులు కృష్ణశర్మ, నరేష్ శర్మ, అభిలాష శర్మ, సంగమేశ్వరశర్మ. భార్గవశర్మ తదితరులున్నారు.



బోనాలతోఊరేగింపుగా వెళుతున్న మహిళలు

## రాయపోల్ గ్రామాన్ని సందర్శించిన ఎస్ఐ మానస



రాయపోల్‌లో ప్రజలతో మాట్లాడుతున్న ఎస్ఐ మానస

రాయపోల్ జూలై13ప్రభాతవార్త

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని రాయపోల్ ఎస్ఐ మానస అన్నారు. అదివారంరాయపోల్ గ్రామాన్ని ఆమె సందర్శించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. .త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయనిప్రజలందరూ కలిసిమెలిసి ఉండి శాంతియుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి గ్రామ ప్రజలు సహకరించాలని అన్నారు.గ్రామంలో ఎమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు .అదే విధంగా ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని అన్నారు.యువకులు గంజాయి,డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు వారిని గమనిస్తూ ఉండాలని తెలిపారు.సైబర్‌నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,బ్యాంకు అధికారులము అంటూ సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తే మీ పర్సనల్ డాటాను షేర్‌చేయవద్దని సూచించారు.ఆన్లైన్ మోసాల బారిన ఎవరు పడవద్దని,ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.గ్రామాల్లో ఎవరు బెల్ట్ షాపులు నడపవద్దని సూచించారు.గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేఖమైనకార్యక్రమాలు నిర్వహించినట్లయితే ఎవరన్నా అనుమానా స్పదంగాకనిపించినవెంటనే డయల్ 100 కు కాల్ చేయాలనిసూచించారు

## ఘనంగా ఆషాడ బోనాలు

**-పాల్గొన్న కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి**



ఆషాడ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, జులై 13, ప్రభాతవార్త:** భేల్ టౌన్ షిప్‌లో బెస్త గండపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాల సందర్భంగా ఆదివారం నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో కార్పోరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇన్‌టెక్ కార్యాలయం నుంచి పెద్దమ్మ ఆలయం వరకు బోనాలు తీసి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గంగాపుత్ర సంఘం బాధ్యులు కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డికి అమ్మవారి గుడి,కార్యాలయం ఏర్పాటుకు సహకరించాలని వినతి పత్రం అందచేశారు.ఆలయ, కార్యాలయం నిర్మాణానికి తన వంతు సహాయాన్ని అందిస్తామని హామి చేశారు. కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ యాదవ్, గంగపుత్ర సంఘం సభ్యులు, ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండగ

**-పాల్గొన్న ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్**



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్

**జహీరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** ఆషాడ మాసం బోనాల సందర్భంగా ఆదివారంపట్టణంలోని ఆయా ఆలయాలను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్‌చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతోసుఖశాంతులతోఉండాలని అమ్మవార్లను వేడుకున్నట్లు ఎమ్మెల్యే, చైర్మన్‌లు వివరించారు. ఆత్మకమిటిమాజీచైర్మన్ విజయ్‌కుమార్, జహీరాబాద్, మొగుడంపల్లి, ఝరాసంగంమండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టునారాయణ, సంజీవ్‌రెడ్డి, వెంకటేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజీమ్, నాయకులు నామా రవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, విజిలెన్స్ సభ్యులు రామకృష్ణ, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులుశివప్ప, వెంకట్, శివ ముదిరాజ్,నరేష్‌రెడ్డి, మహమ్మద్ అలీ, జాఫ్సార్, సందీప్ పాల్గొన్నారు.

## గజ్వేల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దాం

**మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్**

**గజ్వేల్ టౌన్, జూలై 13, ప్రభాతవార్త**

గజ్వేల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేందుకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని గజ్వేల్ మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ సర్దార్‌ఖాన్ అన్నారు.ఆదివారంగజ్వేల్‌లోఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను ప్రజల్లోకి కార్యకర్తలు విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. గజ్వేల్‌లో బలహీనంగా ఉన్న కాంగ్రెస్‌ను మాజీ శాసనసభ్యులు తూంకుంట నర్సారెడ్డి నేతృత్వంలో పార్టీకి పూర్వవైభవం తీసుకరావాలని పిలుపునిచ్చారు.

గడిచిన 18నెలలో ప్రభుత్వం అమలు చేసిన చారిత్రక నిర్ణయాలను ప్రతీ ఒక్కరికీ తెలియజేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలలో ఈ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరేవిధంగా ప్రతీకార్యకర్తలు కంకనం కట్టుకోవాలన్నారు.మున్సిపల్ కాంగ్రెప్ అధ్యక్ష, కార్యదర్శులు రాజు, రాములుగౌడ్, నాయకులు మథిన్, జవహార్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, అస్కర్ శ్రీనివాస్, రమేష్‌గౌడ్, కొండల్‌రెడ్డి, శివులు, మహేష్, మల్లారెడ్డి, జహంగీర్, అంజి, షఫీర్, సురేష్, ప్రేమ్, భగవంతరెడ్డితో పాటు ఉన్నారు.

# పల్లెల్లో.. స్థానిక ఎన్నికల హడావిడి...

### అందరి చూపు రిజర్వేషన్ల వైపు



**బిసిలకు 42 శాతం పట్ల హర్షాతిరేకాలు**

**ఆశల పల్లకిలో ఆశావాహులు**

**టేక్మాల్, జులై 13 ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికల సందడినెలకొంటోంది.ఇప్పుడిప్పుడే వేడి రాజు కుంటోంది.దాదాపుఏడాదికాలంగా స్థానిక ప్రజా ప్రతినిధులు లేక ప్రత్యేక అధికారులు, కార్యదర్శుల పాలనలోపనులుసాగినా.. అంతజోరుగా సాగ లేదన్న విమర్శలున్నాయి. కొన్ని అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఇకరాష్ట్రప్రభుత్వం బీసీలకు42 శాతం రిజర్వేషన్లు ప్రకటించ డం, క్యాబినెట్ ఆమోదించడ ంతో వెనుకబడిన వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. దీంతో గ్రామాల్లో స్థానిక సందడి మొదలుకాగా.. స్థానిక ప్రతినిధులుగా కొందరు యువ నాయకలు తెరపైకి వచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే కొందరు నాయకులు తమకు మద్దతు కూడగట్టకునేందుకు విందులు ఏర్పాటు చేస్తుండటం గమనార్హం.

వెనుకబడినతరగతులకు పెరగనున్న ప్రాతినిధ్యం తెలంగాణలో సెప్టెంబర్ 30 లోపు స్థానిక ఎన్నికలు పూర్తి చేయాలనిహైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడంతో. ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వెస్తుండటంతో పల్లెల్లో ప్రచార హడావుడి మొదలైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే లక్ష్యంగా కసరత్తుచేస్తుండగా పల్లెల్లో ఆశావహులు మాత్రం లోలోపల అందరినీ కలుస్తూ తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావాహులు అధికంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు చేస్తున్నా 6 గ్యారంటీ ల గురించి వివరిస్తూ అభివృద్ధి, సంక్షేమం గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ, ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పి కొడుతూ. సమర్థంగా ప్రజల మద్దతు కోరుతున్నారు. ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలలో పార్టీ గుర్తు ఉండగా కాబట్టి పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థి పోటీలో ఉంటారు. ఇష్టం వున్నా లేకున్నా ఆ అభ్యర్థికి ఖచ్చితంగా మద్దతు ఇవ్వాలి పార్టీ నాయకులూ, కార్యకర్తలు. కానీ సర్పంచ్ ఎన్నికలలో పార్టీ గుర్తు ఉండదు కాబట్టి ఎవ్వరైనా పోటీ చేయవచ్చు. మరో విషయం సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులలో గ్రామాల అభివృద్ధి అభివృద్ధికి తోడ్పాటు అందించే సమర్థవంతమైన అభ్యర్థిని స్థానికులు ఎంపిక చేసుకుంటారు. అభ్యర్థికి విద్య, స్థానిక సమస్యల పట్ల అవగాహన, అందరినీ కలుపుకపోయే గుణం,అభివృద్ధి, సంక్షేమం అర్హులందరికీ అందే విదంగా పని చేసే సంకల్పం, వంటి లక్షణాలు ఉన్న వ్యక్తికి మద్దతు ఇస్తూ వచ్చారు. ఇప్పటి వరకు. రాబోయే ఎన్నికల్లో కూడా అదే పునరావృతం కాబోతుంది. దాదాపు ఈ నెల చివరి వారంలో స్తానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశం ఉండటంతో పల్లెల్లో స్థానిక పోరు ప్రచారం జోరు అందుకుంది. తమకు అనుకూలంగా రిజర్వేషన్ వస్తుందనే నమ్మకంతో ఆయా పార్టీల్లోని నాయకులు, కార్యకర్తలు ఆశావాహులు ఉన్నారు. అందుకు అనుగుణంగా ఆశావాహులు లెక్కలు, ఖర్చులు బేరీజు వేసుకుంటూ ముందుకు వెళుతున్నారు. ఇప్పటికే గల్లీ, గల్లీ తిరుగుతూ చోట, మోట నాయకులను కలిసి మద్దతు కోరుతున్నారు. రాబోయే ఎన్నికల్లో తమను గెలిపిస్తే మీ సమస్యలు ఏవైనా తీరుస్తానని హామీ ఇస్తున్నారు అలాగే సకల మర్యాదలు చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ రెండు నెలలు జనాలు స్థానిక ఎన్నికల మత్తులో ఊగిసలాడుతారు. టేక్మాల్ మండలంలో ఎవ్వరికీ ఏ పార్టీలకు పట్టం కడుతారో ఏ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారో వేచి చుద్దాం మరి.



శ్రీ రేణుకా ఏల్లమ్మ, శ్రీ పోచమ్మ దేవతలకు సామూహిక బోనాలను ఊరేగింపుగా తీసుకోచ్చి బోనం నైవేద్యం సమర్పిస్తున్న గ్రామస్తులు

## ఘనంగా ఆషాడం బోనాల సంబురాలు

**-పోతరాజులు విన్యాసాలు, శివసత్తులు శిగాలు**

**-డిజే సౌండ్ ముందు యువకుల కేరింతలు**

**కౌడిపల్లి, జూలై 13, ప్రభాతవార్త:**

ఆషాడ మాసం వచ్చిందనట్లే చాలు గ్రామ దేవతాలయాల వద్ద సందడే సందడిగా మారి పెద్ద ఎత్తున బోనాలను సమర్పించి, ఘనంగా దేవతలను పూజించడం మన తెలంగాణ ప్రజల ఆచారం. ఇందులో భాగంగానే ఆదివవారం నాడు మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామంలో గ్రామ దేవతలైన ఎల్లమ్మ, పోచమ్మ దేవతలకు ఘనంగా ఆషాడం బోనాలను సంబురంగాసమర్పించారు.ముందుగాఉదయం నుండి భక్తులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి, ఒడి బియ్యం సమర్పించి, నాటు కోళ్లను, మేక పోటేళ్లను అమ్మ వారికి బలి ఇచ్చినారు. అనంతరం మధ్యహ్నం గ్రామ కల్లు డిపో నుంచి పెద్ద గౌడు ఒబలాషి పెద్ద యాదగౌడ చేత ఘట్టంను తీసుకోని గ్రామ దేవతలు శ్రీ ఎల్లమ్మ, పోచమ్మలకు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పూరోహితులు కోలచల సుమన్ శర్మ వేద మంత్రాల నడుమ్మ అమ్మవార్లకు ఉదయమే పంచామృతాభిషేకాలు చేసి, పట్టు వస్త్రాలు, పూలతో అమ్మవార్లను అత్యాంత్య వైభవంగా ఆలంకరించి, కుంకుమార్చన చేసిన పిదప భక్తులకు దర్శనాలను అనుమతించారు నర్సాపూర్ నియోజక వర్గ కాంగ్రెసు నాయకులు చంద్రం కృష్ణా గౌడు, జిల్లా ఆర్య వైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు కౌడ శ్రీనివాస్ గుప్త, ఆలయ కమిటీ సభ్యులు చంద్రం దుర్గాగౌడు, ఒబలాషి సత్యనారాయణ గౌడు, గుడ్డంల దుర్గయ్య, మాటూరి శాకయ్య, భుజిరంపేట మల్లేశం, డా. దుర్గేష్, గ్రామపెద్దలు చిలుముల దుర్గారెడ్డి, రాజురెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆయా పార్టీల నాయకులు కుర్మ లక్ష్మణ్, నాండ్ల వెంకటేశం గుప్త, పోల నవీన్, మట్ట నీరజ బుచ్చిరెడ్డి, రాందాసుపల్లి శ్రీనివాస్ యాదవ్, దర్జి చంద్రం, దర్జి సత్యనారాయణ, కారోబార్ యేల్లం, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



కల్లుగీత కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌గౌడ్

### జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు

## నిరాహార దీక్షలను జయప్రదం చేయండి

**మునిపల్లి, జులై 13(ప్రభాతవార్త):**

కల్లుగీత వృత్తిలో ప్రమాదానికి గురైన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని నేడు జిల్లా కలెక్టరేట్‌ల ముందు నిరహార దీక్షలు చేపట్టాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు.ఆదివారం నాడు మునిపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కల్లుగీత కార్మిక సమావేశంలో ఆయన మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా కల్లుగీత వృత్తిలో ప్రమాదాలు జరిగిన 710 మందికి 12 కోట్ల 96 లక్షలు ఎక్స్‌గ్రేషియా రాష్ట్రప్రభుత్వం ఇవ్వాల్సి వుండగా ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందన్నారు.వీరిలో 130 మంది చనిపోగా 120 మంది శాశ్వత వికలాంగులు.460 మంది వికలాంగుల య్యారన్నారు.వీరికి వెంటనే డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎక్స్‌గ్రేషియా గురించి అనేకసార్లు అధికారులకు,మంత్రులకు తెలియ జేసినప్పటికీ ఎలాంటి స్పందన కనిపించలేదన్నారు. 2024 జూలై 14న లస్కర్‌గూడ లో జరిగిన కాటమయ్య రక్షణ కవచం పథకం ప్రారంభ సభలో ఎక్స్‌గ్రేషియా విషయంసిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా అదే సభలో వారు ఇప్పుడే ఈ రోజే డబ్బులు విడుదల చేస్తామని చెప్పారని గుర్తు చేశారు.వారి పక్కనే బిసి సంక్షేమశాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్,ఎక్సైజ్‌శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు ఉన్నారు. కానీ ఇంతవరకు ఇవ్వలేదని వేదనవ్యక్తం చేశారు.400 కేసులు పెండింగ్ లో ఉన్నాయని దీనిని కూడా కొనసాగించాలని డిమాండ్ చేశారు.560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి ఈత తాటి చెట్లు కోసం ప్రభుత్వ భూమి ఐదు ఎకరాలు ఇవ్వాలని,అర్హులైన వారికి టిఎఫ్టి లైసెన్స్,పెన్షన్లు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు.అక్రమ మద్యం బెల్టు షాపులను అరికట్టాలని, వీటి పరిష్కారం కోసం ఈ నెల14 సోమవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరాహారదీక్షలో జిల్లాలోని కల్లుగీత కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.మండల అధ్యక్షులు నాగరాజు గౌడ్ నాయకులు రాములు గౌడ్,దుర్గాగౌడ్,అంజన్నగౌడ్,సుభాష్‌గౌడ్,లక్ష్మణ్‌గౌడ్,సంతోష్‌గౌడ్, వీరన్నగౌడ్ ,మానేయ్యగౌడ్, నరసింహగౌడ్, సాయిగౌడ్ పాల్గొన్నారు.

# అదును దాటుతున్నా..నీటి విడుదలలో జాప్యం

**చౌటకూరు, జులై 13, ప్రభాతవార్త:** వానాకాలంలో వరి పంట సాగుకు సింగూరు జలలు ఎప్పుడు విడుదలచేస్తారాఅని అన్నదాతు ఆశగా ఎదురు చూస్తున్నారు. కాలువల ఆధునీకరణ పేరుతో నీటి పారుదల శాఖ అధికారులు గత ఏడాది ఖరీఫ్ యాసంగి సీజన్‌లకు జలాలు విడుదల చేయకుండా క్రాప్ హాలిగే ప్రకటించారు. ఈ సారైనా సాగుకు జలాలను విడుదల చేస్తారా లేదా అన్న బెంగతో రైతులురోజులు గడపాల్సిన దుస్థితి దాపురించింది. సింగూరు నుంచి సరఫరా అయ్యే కాల్వలకు సిమెంట్ లైనింగ్ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం 1.69 కోట్ల రూపాయలను మంజూరు చేయగా సీవెట్ కాంట్రాక్టు సంస్థ పనులను దక్కించుకుని ప్రాజెక్టు ఎడమ కాలువ డిస్ట్రిబటర్ కాలువలో మొదటగా జంగిల్ క్లియరెన్స్ చేసి సిమెంట్ లైనింగ్ పనులకు చేపట్టాల్సి ఉండటంతో జంగిల్ కటింగ్ పనులు పూర్తి స్థాయిలో పూర్తి చేయలేకపోయారు. ఏడాది కాలంగా జంగిల్ కటింగ్ క్లియరెన్స్ పనులకే పరిమితం కావడంతో మరో తొమ్మిది కిలో మీటర్ల దూరం ప్రొఫైల్ వాల్ పనులు నిర్వహించలేదు. తొలగించినముళ్లకంపచెట్లు ఆలాగే ఉండిపోయాయి. గత రెండు సీజన్‌లుగా సాగు నీరువిడుదల కాక రైతులుఆర్థికంగా,మానసికంగాఇబ్బందలు, అవస్థలుపడక తప్పలేదు. ఖరీఫ్ సీజన్ ముంచుకు వస్తున్నా సిమెంట్ లైనింగ్ పనుల నిర్మాణం శ్రీకారానికి నోచుకోకపోతుండటంతో అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టులో 18.535 టీఎంసిల నీరు ఉన్నప్పటికీ అధికారులు సాగు నీటిని సరఫరా చేసేందుకు తర్జన భర్జన పడాల్సి వస్తోంది. తూముల ద్వార జలాలను సరపరా కాని పక్షంలో మోటార్ల ద్వారా అయినా పంపింగ్ చేయాలని అధికారులు నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మరోవారం రోజుల వ్యవధితో దమ్ములు చేసుకునేందుకుసన్నద్ధమవుతున్న వేళ నీటి విడుదలలో జాప్యం జరుగుతుండటంతో రైతులు అసహనంవ్యక్తం చేస్తున్నారు. కాలువల కింద అక్కడక్కడ వ్యవసాయ బోరు మోటార్లు ఉన్న రైతులు దుక్కులు దున్ని వరి నాట్లకు సిద్ధంగా ఉన్నారు. సాగునీటిపై ఆధారపడన్న అన్నదాదలు మాత్రం సింగూరు జలాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. జులై మాసంలో వరి నాట్లు వేస్తేనే పంట దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని అన్నదాలు అభిప్రాయపడుతున్నారు. అదును దాటితేపెట్టుబడులుసైతంరావనిరైతులు బెంగ పడుతున్నారు. 40వేల ఎకరాల ఆయకట్టు సాగుకు నీరు దేవుడెరుగు కనీసం 20వేల ఎకరాలకైనా జలాలను అందించాలని రైతులు అంటున్నారు



మంజీరా ప్రాజెక్టు దృశ్యం

**దామోదర్‌రాజనర్సింహాపైనే భారం...**

ప్రస్తుత సీజన్‌కు జలాలను విడుదల చేయించే భారం రాష్ట్రవైద్యఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహాపై ఉందని చెప్పక తప్పదు. ఆధునీకరణకునిధులుమంజూరు అయినా కాంట్రాక్టర్ పనులు చేపట్టేందుకు అలసత్వం ప్రకటిస్తున్నందున మంత్రిదామోదర్ నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షించి నీటి విడుదలకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రైతులు ఆభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**-సేద్యానికి నీళ్లందించండి-మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్...**

సింగూరు ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు సాగు నీరు అందించాలని, గత ఏడాది రైతులు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఖరీఫ్, యాసంగి పంటలకు క్రాప్‌హాలిడే ప్రకటించారని, ఈ మారు రైతులకు సాగు నీరు సరఫరా చేయాల్సిందే అని మాజీ ఎమ్మెల్యే కంటి క్రాంతి కిరణ్ డిమాండ్ చేస్తున్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహా చొరవ తీసుకుని నీటిని విడుదల చేయించాలని క్రాంతి కిరణ్ హితవు పలికారు.

**-ప్రభుత్వానికిప్రతిపాదనలుపంపించాం**

**-డీఈఈ నాగరాజు...**

ఖరీఫ్ సీజన్‌కు సాగు నీరు అందించాల్సి ఉంటుందని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని సింగూరు ప్రాజెక్టు డీఈఈ నాగరాజు పేర్కొన్నారు. సిమెంట్ లైనింగ్ పనులు పూర్తి కానందున గ్రావిటీ లేదా మోటార్ల ద్వార పంపింగ్ చేయాలా అన్న అంశాలపై చర్చిస్తున్నామన్నారు. తూముల వరకు గ్రావిటీ ద్వారా నీరు సరఫరా కాని పక్షంలో పంపింగ్ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అధికారి నాగరాజు వివరించారు.

## ఎరువుల దుకాణం ఆకస్మిక తనిఖీ

**మెదక్ పాలనాధికారి రాహుల్ రాజ్**





లక్ష్మీనగర్‌లో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

**పాపన్నపేట, జూలై 13, ప్రభాతవార్త :** రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ వెల్లడించారు. ఆయన ఆదివారం మండల పరిధిలోని పొడిచానుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, విద్యుత్ సబ్స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం లక్ష్మీ నగర్ లోని ఫర్టిలైజర్ షాప్ పరిశీలించారు ,అనంతరం ఆయన మాట్లాడుతూజిల్లా మొత్తంలో 4675.89 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయన్నారుజిల్లాలో ఎలాంటిఎరువుల కొరత లేదని స్పష్టం చేశారురైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు. లక్ష్మీ నగర్‌ఫర్టిలైజర్ షాప్ లో యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నిల్వ, అమ్మకాలు ఈ పాస్ యంత్రంలో నమోదు వివరాల ను ఆయన పరిశీలించారు.ప్రస్తుతం యూరియా, కాంప్లెక్స్ ఎరువులతో పాటు పొటాష్ అందుబాటులో ఉన్నాయని, యూరియాకు ఎలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ తెలిపారు.మండలంలోని వివిధ గ్రామాల ఎరువుల విక్రయ కేంద్రాలకు మ్యాపింగ్ చేయాలని, వ్యవసాయ సిబ్బందిని ఆదేశించినారు. ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వహకులు ప్రతిరోజు సమయపాలనపాటించి,వచ్చిన ఎరువులను క్రమ పద్ధతిలో రైతులకు అందించాలని సూచించారు. అనంతరం పొడిచాన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సీలోని హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు, అవుట్ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయని రోగులు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తంచేశారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బోరంచ పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు



ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే సతీమణి అనుపమరెడ్డి

**-బోనాలు సమర్పించిన ఎమ్మెల్యే సతీమణి అనుమపరెడ్డి**

**మనూర్, జులై13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మంజీర నది ఒడ్డున ఉన్న బోరంచ గ్రామంలోని నల్ల పోచమ్మ తల్లికి ఆదివారం ఆషాడ మాస బోనాలు సర్పించారు. గ్రామంలోని పురవీధుల గుండా భాజా భజంత్రీల మధ్య పోతురాల విన్యాసాలు, నృత్యలతో బోనాలను ఊరేగిస్తూ ఆలయానికి చేరుకుని ఆలయంలో ప్రత్యక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల కార్యక్రమలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి సతీమణి పట్లోల్ల అనుపమరెడ్డి పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న బోనాలను ఆలయ ఇఓ శివరుద్రప్ప, ఆలయ అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దు స్వామి, నాగయ్యస్వామి, ప్రవీణ్‌స్వామిలు ఘనంగా స్వాగతం పలికి ఆలయంలో వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించి బోనాలు అమ్మవారికి సమర్పించారు. బోనా ల వేడుకల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి పట్లోళ్ల అనుపమరెడ్డిలను ఆలయకమిటి బాధ్యులు ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్‌రెడ్డి, రమేష్,నర్సింహారెడ్డి, బానపురం రాజు, మతిన్, రాజు, బక్కన్న, నర్సింలు, శేఖర్,రమేష్‌రెడ్డి ు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బోనాల ఊరేగింపు

**కొండాపూర్, జూలై 13(ప్రభాతవార్త):**

మండలంలోని మల్కాపూర్ శివారులోని నేషనల్ హైవే మల్కాపూర్ మదిర కిష్టయ్య గూడెం రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఆషాఢ మాసం బోనాలతో గౌడ కులస్థుల బోనాలఊరేగింపు వైభవంగా జరుపుకొన్నారు. ఆదివారం మల్కాపూర్ గౌడ సంఘం ఆద్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో తరలి వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీస్సులు మన అందరి పైన ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, ఆలయ కమిటీ చైర్మెన్ ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్, పార్టీమాజి మండల అధ్యక్షుడు విఠల్,శ్రీధర్‌రెడ్డి, పట్నం మాణిక్యం నాయకులు శివరాజాటిల్, జోగన్నగారి ప్రవీణ్, రాజుగౌడ్, సత్యనారాయణ, తదితర్లు పాల్గొన్నారు.

## నాచగిరిలో భక్తుల సందడి

**వర్గల్, జులై13 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని ప్రసిద్ధపుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ్మాస్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో సందడ గామారింది. శనివారం,ఆదివారం సెలవులు రావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామి వారినిదర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



స్వామిదర్శనం కోసం బారులుతీరిన భక్తులు

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్

**హుస్నాబాద్ టౌన్, జూలై 13, ప్రభాతవార్త:** ఈనెల 16వ తేదీన జరిగే సిపిఐ పార్టీ జిల్లా మహాసభలను హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేశామని ఈ మహాసభలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో సిపిఐ పార్టీ తెలంగాణ సాయుధ పోరాటం చేసి లక్షలాది ఎకరాలను నిరుపేదలకు పంచిన విషయాన్ని గుర్తు చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ప్రజలకు విద్యా , వైద్యం స్వేచ్ఛ స్వాతంత్ర్యం సమానత్వం గ్రామాలలో ప్రజలకు మౌళిక వసతుల కోసం పోరాడింది సిపిఐ పార్టీనే అన్నారు. నిర్వహించబోయే మహాసభలకు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్‌లు హాజరవుతున్నారని వివరించారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం



. ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**బిసి రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మక నిర్ణయం**

**సిద్దిపేటప్రభాతవార్తప్రతినిధి, చిన్నకోడూర్:**సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి నిరూపించారని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. బిసి రిజర్వేషన్ బిల్లు 42శాతం కల్పిస్తున్నందుకు చిన్నకోడూర్ మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రుల చిత్రపటాలకుపాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నుండి ఇచ్చిన హామీల అమలుతో పాటు ఎవరికి ఎంతో వారికి అంత అనే నినాదంతో సామాజిక న్యాయం చేయాలని చూస్తుందన్నారు. 42శాతం బిసిలకు రిజర్వేషన్‌లతో రాజకీయాలుమారుతాయని స్పష్టం చేశారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నరసింహులు, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు సంపత్, శేఖర్, వెంకట్, రాజు, నాగరాజు, స్వామి, బాబు, దేవయ్య, రాజు, శేఖర్, మల్లేశం, రాజు, మల్లేశంతో పాటు తదితరులు ఉన్నారు.

## పథకాలను వెంటనే అమలు చేయాలి

**డిబిఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి శంకర్**



. మాట్లాడుతున్న డిబిఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి శంకర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు రాజీవ్ యువవికాసం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే అమలు చేయాలని దళిత బహుజన్ ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి పి శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం సిద్దిపేట భగత్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజల ఓట్ల కోసంఇచ్చినహామీలుఅమలుచేయడంతో ప్రభుత్వం విఫల మయిందన్నారు. ఇచ్చిన హామీల అమలుకు మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి చర్చించుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షలకు పైగా మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హత కలిగి ఉన్నారని అందరికి పథకాన్ని అమలు చేయడంతో పాటు భూమిలేని ప్రతీ కూలికి కూడా భరోసా అచ్చే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ , అధ్యక్షులు శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాతరాజు శంకర్, జిల్లా కోశాధికారి తిరుపతితో పాటు తదితరులు ఉన్నారు...

## ఘనంగా పోచమ్మ బోనాలు



.పోచమ్మ బోనాల దృశ్యం

**బెజ్జంకి, జూలై13, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం, మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో ఆదివారం రోజున పోచమ్మ బోనాల పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. డప్పు చప్పులు, శివసత్తుల ఆటపాటలతోగ్రామంలోని ప్రధాన వీధుల్లో భక్తులు ఊరెగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలతో పాటు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ముదిరాజ్ సంఘ పెద్దలతో పాటు లక్ష్మీపూర్‌లో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బోధన విద్యార్థుల వ్యక్తిత్వాన్ని పెంచేలా ఉండాలి

**వికాస్ సిబిఎస్ఈ పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా**



అవగాహన సదస్సులో పాల్గొన్న ఉపాధ్యాయ బృంధం

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి :**

విద్యార్థులకు బోదించే సమయంలో వ్యక్తుత్వాన్ని కెపాసిటి బిల్డు చేస్తూ బోదిస్తేజీవనవిధానంలోవారికి ఈపద్దతి ఎంతగానో ఉపయోగ పడుతుందని వికాస్ హై స్కూల్ సిబిఎస్ఈ ప్రిన్సిపాల్ ఉమా అన్నారు. ఆదివారం రోజున పాఠశాలలో వ్యూహం మార్గదర్శకాలు,కెపాసిటీ బిల్డింగ్, కార్యక్రమాన్ని నిర్వహించిఉపాధ్యాయులకు బోదించే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ విద్యార్థులకు చదువు, అనుభవం,బోదనలుశాస్త్రంచదవడంలోవ్యూహం భవిష్యత్ మార్గదర్శకాలు, కెపాసిటి అభివృద్ది వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యం చేరుకోవాలంటే వ్యూహంతో చదిదితే తప్ప ముందుకు సాగలేరన్నారు. ఉపాధ్యాయులు రవితో పాటు ఉన్నారు.

# ప్రభుత్వ భూముల్లో యధేచ్చగా మట్టి తరలింపు

**నిద్రావస్థలో అధికార యంత్రాంగం**

**హత్నూర జులై 13 ప్రభాత వార్త:**హత్నూర మండలంలో అక్రమమట్టి రవాణా ఆగడాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయి. పట్టా భూమి అయినా,ప్రభుత్వ భూమి అయినా ఇంకేదైనా సంబంధంలేకుండా మట్టి అక్రమంగా తరలించామా లేదా అనేది ప్రధానంగా సాగుతున్న వ్యాపారంగా మారిందని, మండలంలో వివిధ గ్రామాలలో అక్రమ మట్టి రవాణా జోరుగా సాగుతుందని అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో ఈ వ్యాపారం మరింత ఉధృతంగా సాగుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. హత్నూర మండలం చింతల్ చెరుగ్రామం పరిధిలోని ప్రభుత్వ భూమి నుండి మట్టి యదేచ్చగా ఇటుక బట్టీలకు ఆక్రమంగా జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామానికిసమీపంలోని ప్రభుత్వ భూమిని, ప్రభుత్వం గతంలో కొంతమందికి అసైన్మెంట్ కమిటి ద్వారా కేటాయించిందని అన్నారు. అక్రమట్టి రవాణాదారుల కన్ను ఈ భూమి పై పడటంతో అసైనీలకు ఎంతో కొంత ముట్టచెప్పి, తమ అక్రమ మట్టివ్యాపారానికి దారులు వేసుకున్నారు. గత వారం రోజుల నుండి ఈ అసైన్ భూమి నుండి రాత్రిపూట యదేచ్చేగా మట్టిని తరలించారని పలువురు గ్రామస్తులు తెలిపారు.

ఇక్కడి నుండి మట్టిని ఇటుక బట్టీలకు తరలించారని వారు పేర్కొన్నారు. సంబంధిత ఉన్నతాధికారులు ఈ అక్రమ మట్టిరవాణా పైవిచారణ జరిగి తగినచర్యలుతీసుకోవాలనిస్థానికులు కోరుతున్నారు.

ఈ విషయమై హత్నూర ఆర్ఐ హరిబాబును వివరణ కోరగా చింతల్ చెరువు గ్రామం నుండి మట్టి తరలింపు విషయం తన దృష్టికి రాలేదని, ఫిర్యాదు వస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.



: మట్టి తరలించిన ప్రభుత్వ భూమి

## కిటకిటలాడిన తునికి నల్ల పోచమ్మ ఆలయం



తునికి శ్రీ నల్ల పోచమ్మ తల్లిని దర్శించి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

**కౌడిపల్లి, జూలై 13, ప్రభాతవార్త:**

జిల్లాలలోనే రెండవ అతిపెద్ద జాతరగా పేరుగాంచిన తునికి తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదివారం నాడు భక్తులతో కిటకిటలాడిపోయింది. ఆషాడ మాసం పురస్కరించుకోని తునికి శ్రీ నల్ల పోచమ్మ తల్లిని శాకాంబరిమాతగా కూరగాయలతో అంగరంగ వైభవంగా ఆలయం పూజారి శివప్ప, రాజేశ్‌లు అలంకరించి, ఆలయ ఇంచార్జి ఈఓ రంగరావు ఆధ్వర్యంలో అమ్మవారికి ఆలయ అర్చకులు పంచామాతృతాభిషేకాలు నిర్వహించి, కుంకుమార్చన, హారతలు ఇచ్చిన తర్వాత భక్తులకు దర్శనాలకు అనుమతించారు. కాగా ఆదివారం ఉదయం నుండియే భక్తులు పెద్దఎత్తున ఆలయం వద్దకు తరలి వచ్చినారు. ఆలయం ప్రాంగణం భక్తులతో కోలహాలంగా మూరిపోయింది. భక్తులు తమ కొరికలను తీర్చిన తల్లికి మొక్కులు తీర్చుకున్నారు. శివసత్తుల శిగాలతో, డప్పుచప్పుల నడుమ అమ్మ ఆలయం చుట్టు బోనాల ఊరేగింపు నిర్వహించి, అమ్మవారి ఎదుట బోనం నైవేద్యాలను సమర్పించి, కోళ్ళ, మేకలను బలి ఇచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. కొంత మంది భక్తులు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. టిఆర్ఎస్ నాయకులు నాగుసాన్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ అల్మాయిపేట యేల్లం దంపతులు అమ్మవారికి మొక్కులు తీర్చుకుని, ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయం వద్ద ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యంతో పాటు మౌళిక సదూపాయాలను ఆలయ ఈఓ రంగారావు, తన సిబ్బందితో ప్రత్యేక చోరవ తీసుకున్నారు. కాగా ఆలయం వద్ద మౌళిక సదూపాయాలను కల్పించుటలో భాగంగా కాటేజ్‌ల నిర్మాణంకు దాతలు స్వచ్చందంగా ముందుకు వచ్చి విరాళాలను అందించి, ఆలయ అభివృద్దికి తమ కృషి చేసినట్లు అగుతారని ఈఓ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీరి తోపాటు ఆలయం జూనియర్ ఆసిస్టెంట్ వెంకటరెడ్డి, ఆలయ ఆర్చకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై ప్రజావాణి

**మునిపల్లి/కొండాపూర్, జూలై 13(ప్రభాతవార్త):**

ప్రజల సమస్యలు పరిష్కారం కొసం తాహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికార్యక్రమంలో మండల ఎంపీడీవో,ఎంపీఒ, ఏపీవో, ఇరిగేషన్‌ఎఈ, విద్యుత్ ఏఈ, ఎంఈఓ, ఏపిఎం, ఎంఎఓ, ఏఈ పిఆర్, అగ్రికల్చర్ ఏవో, హార్టికల్చర్ ఇతర మండల స్థాయి అధికారులు ప్రజావాణిలో హాజరు కావాలని స్థానిక తహసిల్దార్ గంగాభవాని,అశోక్‌లు అధికారులకు సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం10:30 నుండి మధ్యాహ్నం 01:30 సమయం వరకు నిర్వాహిస్తామన్నారు. సమస్యలనుదరఖాస్తు రూపంలో అందజేసి రసీదు తీసుకోవాలని అన్నారు.ఇచ్చిన దరఖాస్తును పరిశీలన చేసి సంబంధిత అధికారులతో సమన్వయమై సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**గజ్వేల్‌టౌన్, జూలై13, ప్రభాతవార్త:**



విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

గజ్వేల్‌లోని వాలీబాల్ అసోసియోషన్ ఫిట్నెస్‌గ్రూప్ ఆధ్వర్యంలో అధ్యక్షులు బాసిడి మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు హరి, సభ్యుల ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన వాలీబాల్ టోర్నీ ఆదివారం రోజునముగిసింది. ఈ సందర్బంగా నిర్వహించిన టోర్నీలో 32 టీంలు పాల్గొనగా విజేతలుగా ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులు నిలువగా రెండవ స్థానంలో అహ్మదీపూర్ టీం, మూడవ స్థానంలో సెయింట్ జోసెఫ్ టీంలు నిలిచాయి. విజేతలకు కబడ్డి అసోసియోషన్ అధ్యక్షులు ఎన్సి సంతోష్ చేతుల మీదుగా టెన్నిస్ గ్రూప్ సభ్యులు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు

## పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం



**పెద్ద శంకరంపేట, జూలై 13, ప్రభాతవార్త :** ఎద్ద శంకరంపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..అధ్యక్షులుగాకందుకూరిరవీందర్, ప్రధాన కార్యదర్శిగా చకిలం సంతోష్ కుమార్, కోశాధికారిగా మునీగాల సంఘం, గౌరవ అధ్యక్షులుగా దాది గారి గంగాధర్ ఉపాధ్యక్షులుగా రాగం సిద్దేశ్వర్, గడ్డం మల్లేశం, సహాయ కార్యదర్శిగా మద్దికుంట రమేష్, పాపిశెట్టి సంతోష్, దాదిగారి నరేష్, సహాయ కోశాధికారులుగా రాగం శ్రీనివాస్, కొత్తశ్రీనివాస్,లను ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



: గోసాయిపల్లికి రోడ్డు నిర్మాణం పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**సిర్గాపూర్, జులై 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోసాయిపల్లి గ్రామానికి నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు.రోడ్డునుపరిశీలిస్తున్నఎమ్మెల్యేకు గ్రామ యువకులు, ప్రజలు కలుసకుని కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏండ్ల తమ కలను సాకారం చేస్తుండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గోసాయిపల్లి గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**సిర్గాపూర్, జులై13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంతర్గావ్ గ్రామంలో132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్థలాన్ని పరిశీలించారు. గ్రామంలో సబ్ స్టేషన్ పనులు పూర్తయితే విద్యుత్ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేసిన మాజీ ఎమ్మెల్యే

**సిర్గాపూర్, జులై 13, ప్రభాతవార్త:** మండలంలోని వాసర్ గ్రామానికి చెందిన ఉసాబాయి, కల్హేర్ మండలం అల్లిఖాన్ గ్రామానికి చెందిన లక్ష్మిలు ఆనారోగ్యానికి గురికావడంతో కార్పోరేట్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందుకునేందుకు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆదివారం సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తనయ, టిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహారెడ్డి శ్రేయరెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు నరసింహారెడ్డి, లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, కురుమ సంఘం తాలుకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ,పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు నగేష్‌సేట్, మండల పార్టీ అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, రామ్‌సింగ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ శెట్కార్, మాజీ సర్పంచ్ సంగప్ప, నాయకులు నారాయణ, సంతోష్ కురుమ,సతీస్ తదితరులు పాల్గొన్నారు.



సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందచేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

# వెయ్యి కిలోల బెల్లం, 50కిలోల పటికలు స్వాధీనం

**ముగ్గురిపై కేసు నమోదు**

**హుస్నాబాద్ రూరల్, జూలై 13, ప్రభాతవార్త:**

వెయ్యి కిలోల బెల్లంతో పాటు 50కిలోల పటికలు, 2లీటర్ల సారాను శనివారం రాత్రి ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే హుస్నాబాద్ ఎక్సైజ్ పరిధిలోని అక్కన్నపేట మండలంలో శనివారం అర్థ రాత్రి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐలు దామోదర్, రూపలు రూట్‌మ్యాప్ నిర్వహిస్తుండగా బొత్తలపల్లె తండాకు చెందిన భూక్య రమేష్ ద్విచక్రవాహనంపై 5కిలోల పటిక, 20కిలోల బెల్లం, 2లీటర్ల గుడుంబాను తరలిస్తుండగా తనను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా తనకు విక్రయించిన అక్కన్నపేటకు చెందిన బింగి చంద్రమౌళి, బింగి శారదల వివరాలు తెలపగా అధికారులు వెంటనే వారి ఇంట్లో తనకీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో 980 కిలోల బెల్లంతో పాటు 45కిలోల పటిక, స్వాదీనం చేసుకోగా మొత్తం బెల్లం1000కిలోలతో పాటు 50కిలోల పటికతో పాటు 2లీటర్ల గుడుంబాను స్వాదీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేయడంతో పాటు రమేష్‌కు సంబంధించిన ప్యాషన్ ప్రో ద్విచక్రవాహనాన్ని స్వాదీనం చేసుకున్నట్లు సిఐ పవన్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక ప్రతిభ చూపిన తమ సిబ్బంచదిని బద్దం రాజు, సతీష్, రవిందర్‌లను సిఐ ప్రత్యేకంగా అభినందించారు.



స్వాదీనం చేసుకున్న వాహణం, బెల్లం,పటికలు గుడుంబాతో ఎక్సైజ్ అధికారులు

## దివ్యాంగుల మహాసభను విజయవంతం చేయాలి

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి:**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ దివ్యాగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16వ తేదీన సిద్దిపేటలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల సభకు దివ్యాంగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ దండు శంకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వితంతువులు, వృద్దులకు రూ 4016, వికలాంగులకు రూ 6వేల16 రూపాయల ఫించన్లు ఇస్తామని, ఉచిత ఆర్టీసి బస్సు సౌకర్యాలు వెంటనే కల్పించాలనే డిమాండ్‌లతో ఈసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. సంపత్, శ్రీశైలం, అంజయ్య, యాదగిరి, నారాయణతో పాటు తదితరులు ఉన్నారు.

## బోరంచ పోచమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



: బోరంచ నల్లపోచమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, జులై 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచ గ్రామంలో కొలువుండి భక్తులచే నిత్య పూజలందుకుంటున్న శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి ఆదివారం ఆషాడ మాస బోనాలను సమర్పించారు. బోనాల కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని పోచమ్మ తల్లి ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయకమిటి అధ్యక్షులు మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు భోజిరెడ్డి, నాయకులు మహేష్‌రెడ్డి, దత్తుగౌడ్, మాజీఎంపిటిసి సభ్యులు సర్దార్‌నాయక్, అఖిలేష్‌రెడ్డి, బక్కన్న, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కరస్‌గుత్తి ఆసుపత్రికి కాయకల్పా అవార్డు



కాయకల్పా అవార్డు అందుకున్న కరస్‌గుత్తి సిహెచ్‌సి దృశ్యం

**నాగల్‌గిద్ద, జులై 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కరష్‌గుత్తిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కాయల్పా అవార్డుకు ఎంపికయింది. సంగారెడ్డి జిల్లాలో9 కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లు ఉండగా అందులో 5 ఆసుపత్రులు (కరష్‌గుత్తి, మిర్జాపూర్(బి), నారాయణఖేడ్, సదాశివపేట, జోగిపేట) కాయల్పా అవార్డుకు ఎంపికయ్యాయి. కయల్పా అవార్డుకు ఎంపికైన ఆసుపత్రులకులక్షరూపాయలచొప్పుననగదు ప్రోత్సాహకం అందించనున్నారు. ఆసుపత్రికి ప్రోత్సాహకంగా అందచేసిన 1 లక్ష రూపాయలలో 25 వేల రూపాయలను ఆరోగ్య సిబ్బందికి, మిగతా 75వేలను ఆసుపత్రి అవసరాలకు వినియోగిస్తారు.

## బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



బోనాల ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడి

**రామచంద్రాపురం, జులై13, ప్రభాతవార్త:** రామచంద్రాపురం పట్టణ పరిధిలోని బిహెచ్ఈఎల్ పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద ఆదివారం బెసనత గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం బోనాలను పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొంది. ఆయా ప్రాంతాలు అమ్మవారి నామస్మరణతో మారు మ్రోగాయి. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపిపి అధ్యక్షులు యాదగిరి యాదవ్, సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నందకిషోర్‌కు ఆర్థిక సహాయం

**రామచంద్రాపురం, జులై 13, ప్రభాతవార్త:**

రామచంద్రాపురంలో నివాసం ఉంటున్న రావుల నంద కిషోర్‌రెడ్డి (తండ్రి లేనిబిటెక్ విద్యార్థి)కి మిత్రులు, ఆత్మీయుల దాతల సహకారంతో ఆదివారం 33వేల 116 రూపాయలను అందచేశారు. కుటుంబ అవసరాల కొరకు ఓ వైపు చదువుకుంటూ ర్యాపిడో బైక్‌ను తోలుతూ జీవనం సాగిస్తున్న నంద కిషోర్‌రెడ్డి ప్రమాదావశాస్తు ప్రమాదానికి గురికావడంతో ఆసుపత్రి ఖర్చులకు 10లక్షలరూపాయల వరకు ఖర్చయింది. నంద కిషోర్ పరిస్థితిని తెలుసుకున్న శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం తన మిత్ర బృంధం, తనఆత్మీయులవద్ద నుంచి ఆర్థిక సహాయం అందుకుని బాధితుడికి అందచేశారు. టీంచారిటీఫౌండేషన్‌వ్యవస్థాపక అధ్యక్షులు ఆటుగారి అనిల్‌లడ్డు,గండికోటరవి, ప్రమోద్,భరత్, అఖిల్,ఆదర్శ్ ు పాల్గొన్నారు. సహాయం అందచేసిన బలరాంకు కిషోర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ముదిమాణిక్యం విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనం జరుపుకుంటున్న ముదిమాణిక్యం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

**పుల్‌కల్, జులై 13, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం అందోల్‌లోని ఎస్ఎఫ్‌కే ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఆహ్లాందంగా జరుపుకున్నారు. ఒక చోట కూర్చుని విద్యను అందుకున్న విద్యార్థులు వేరే వేరే ప్రాంతాల్లో స్థిరపడి జీవనం సాగిస్తున్న స్నేహితులు ఆదివారం ఒక చోటకు చేరుకుని నాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ తీపి గుర్తులను గుర్తు చేసుకుంటూ రోజును ఆహ్లాదంగా గడిపారు. నాడు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను కార్యక్రమానికి ఆహ్వానించి ఘనంగా సత్కరించి ఆశీర్వచనాలు అందుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వనాథం, దామోదర్, బాగారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటస్వామి, సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో యువకుడి హత్య

**జహీరాబాద్, జులై 13, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణ పరిధిలోని ఫైజ్ నగర్ కాలనీకి చెందిన మహమ్మద్ తాజుద్దీన్ (22) హత్యకు గురయ్యాడు. పట్టణ పరిధిలోని అల్లానా రోడ్డులోని రహమత్ నగర్ ప్రాంతంలో తాజుద్దీన్ మృతదేహాన్ని కనుగొన్నారు. శనివారం మధ్యాహ్నం నమాజ్‌కు వెళుతున్నట్లు ఇంట్లో చెప్పి వెళ్లిన తాజుద్దీన్ రాత్రికి ఎంతకూ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తాజుద్దీన్ ఆచూకికై వెతికాడుతుండగా జామ మజీదు వద్ద తాజుద్దీన్ ద్విచక్ర వాహనాన్ని కనుకొన్నారు.

